**విలేకరులు కావలెను**

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

98498 39560

Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 164 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: శనివారం 14-6-2025 పేజీలు : 10 E-mail:vajrabharathi@gmail.com




## ఏడాదిలోపే ముఖ్యమైన పథకాలన్నీ అమలు

**కూటమి ఏడాది సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం.. ప్రజల్లోకి వెళ్లి అమలు చేసిన పథకాలను వివరించండి**

**ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**టీడీపీ నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్**

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 23నుంచి నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని టీడీపీ శ్రేణులను ఆదేశించారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో శుక్రవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదిలో ప్రభుత్వ కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలని సూచించారు. ఇందులో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రచారం చేసే

మిగతా 2లో





## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి
- ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం
- ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు
- తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక

టెల్ అవీవ్, టెహ్రాన్, జూన్ 13: ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలు, క్షిపణి కేంద్రాలే లక్ష్యంగా... శుక్రవారం ఆ దేశంపై ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో (టెహ్రాన్ స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో).. ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన 200కు పైగా యుద్ధవిమానాలు భీకర దాడులకు దిగాయి. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో దశలవారీగా జరిపిన ఈ దాడుల్లో భాగంగా..

- మిగతా 2వ పేజీలో

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వాయిదా!

- ప్రైవేటు కాలేజీల జమా ఖర్చులపై నివేదిక ఇవ్వాలన్న సీఎం
- టాస్క్ ఫోర్స్ తనిఖీల్లోతేలిందేమిటి అంటూ ప్రశ్న.. అధ్యయనం తర్వాత చూద్దామని వ్యాఖ్య
- విద్యాశాఖ ఉన్నత అధికారులతో సమీక్ష
- గురుకులాలకు తాళాలు, అధికారుల తీరుపై ఆగ్రహం!

హైదరాబాద్: ఇంజనీరింగ్ ఫీజుల పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల జమా ఖర్చుల ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అసలు ఇంజనీరింగ్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఉందా? అని కూడా ఆయన అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల

2లో





## ఎలా బతికానో నాకే అర్థం కావట్లేదు!

**విమానం కూలగానే నేనూ చనిపోయాననుకున్నా**

**విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ రమేశ్ వ్యాఖ్యలు**

**రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోదీ**

అహ్మదాబాద్, జూన్ 13: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైన ప్రయాణికుడు విశ్వాసకుమార్ రమేశ్ (45)! తాను బతకడం నిజంగా అద్భుతమేనని రమేశ్ చెప్పారు. ప్రస్తుతం అహ్మదాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం డీడీ న్యూస్‌తో ప్రమాద ఘటన గురించి వివరించారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికి బయటపడ్డానని చెప్పారు. విమానంలో ఎడమవైపు ఉన్న తన 11ఏ సీటు అత్యవసర ద్వారానికి సమీపంలో ఉందన్నారు. "అంతా నాకళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కావడం లేదు. విమానం కింద పడగానే నేనూ చనిపోయాననుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి శిథిలాల్లో ఉన్నా. విమానం కూలిన తర్వాత నేను కూర్చున్న భాగం భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో పడిపోయింది. విమానం డోర్ విరిగిపోయి ఉంది. నా సీటు విరిగిపోయి, ఎగిరి పడ్డా. వెంటనే లేచి, శిథిలాల నుంచి నడుచుకుంటూ బయటకు వచ్చా. విమానం కుడివైపు భాగంలో ఉన్నవారికి పక్కనే గోడ ఉండడంతో బయటపడే మార్గం లేకపోయింది. ఎడమ వైపు మాత్రం

2లో



## సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది
- ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు కొమ్మినేని అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం
- 'ఎక్స్'లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

2లో

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో జారీ
- సోమవారం విచారణకు హాజరు కావాలన్న అధికారులు
- వాస్తవానికి మే 28నే విచారణకు హాజరుకావాలని మే 26న నోటీసులు
- విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానన్న కేటీఆర్
- ఫార్ములా-ఈ కార్ రేస్‌లో రూ. 54.89 కోట్లు దుర్వినియోగమైనట్లు ఏసీబీ కేసు
- ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్ నమోదు చేసిన దర్యాప్తు సంస్థ

హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు బంజారాహిల్స్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు శుక్రవారం పంపిన నోటీసులో సూచించారు. ఈ కేసులో



## ఏపీలో రేపు పిడుగులతో కూడిన వర్షాలు

- ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు
- రేపు చాలా ప్రాంతాల్లో మేఘావృతం, పిడుగులతో వానలు
- కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు
- మరో రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ సూచన

2లో

## జగన్... నా నుంచి నీకు మరో సవాల్

- వైసీపీ అధినేత జగన్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ సవాల్
- పథకం డబ్బులు తన అకౌంట్‌లో పడుతున్నాయనడం అబద్ధమని వెల్లడి
- ఆరోపణలు నిరూపించడానికి 24 గంటల సమయం ఇస్తున్నట్లు ప్రకటన

2లో



## ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ

- ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ చర్యలని విమర్శ
- దర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ హామీల అమలుపై కేటీఆర్ ప్రశ్నిస్తున్నందుకే కక్ష సాధిస్తున్నారని ఆరోపణ

2లో



# ఏడాదిలోపే ముఖ్యమైన పథకాలన్నీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

విషయంలో పోటీ పడాలని నిర్దేశించారు. 'మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతో పాటు ప్రత్యర్థి పార్టీలు మనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' అమలు చేశాం. ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం వర్తింపజేస్తున్నాం. 67.27లక్షల మంది విద్యార్థులకు రూ.10వేల కోట్లు విడుదల చేశాం. తల్లుల ఖాతాలో రూ.13వేలు, పాఠశాల అభివృద్ధికి రూ.2వేలు కేటాయిస్తున్నాం. గత ప్రభుత్వం 42లక్షల మందికే ఇస్తే వారికంటే ఘనంగా మన ప్రభుత్వం 25లక్షల మందికి అదనంగా పథకాన్ని అమలు చేస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు అయితే మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747కోట్లు. ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులను కలుపుకుంటే ఇది రూ.10వేల కోట్లకు చేరుతుంది. తల్లికి వందనం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక పథకానికి ఇన్ని వేల కోట్లు ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమైన పథకాలన్నింటినీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. ఇంత చేస్తున్నా బుద్ధి, జ్ఞానం లేకుండా వైసీపీ వారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఇదే విషయాన్ని ప్రజలకు చెప్పండి. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడే వారికి అవకాశం కల్పించాలి. జూలై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. విశాఖపట్నంలో 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5లక్షల మందితో నిర్వహిస్తున్నాం. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా 2కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చంద్రబాబు అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా పలువురు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎలా బతికానో నాకే అర్థం కావట్లేదు!

(మొదటి పేజీ తరువాయి)

కొంత ఖాళీ ప్రదేశం ఉండడంతో నేను బయటపడగలిగా. నేను బతికానంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నా కళ్ల ముందే ప్రయాణికులు ప్రాణాలొదిలారు. శిథిలాల నుంచి బయటకు వచ్చేటప్పుడు మంటల ధాటికి నా ఎడమ చేతికి గాయమైంది" అని రమేశ్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రమేశ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆయనకు ప్రాణాపాయంలేదని వైద్యులు తెలిపారు. కాగా బ్రిటన్‌లో నివాసముంటున్న రమేశ్ గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన ప్రాణాలతో బయటపడడాన్ని ఊహకందని అద్భుతంగానే భావిస్తున్నారు. ఎయిరిండియా విమానంలోని 11ఏ సీటులో రమేశ్ కూర్చున్నారు. ఈ సీటు అత్యవసర ద్వారాల్లో ఒకదానికి దగ్గర్లో ఉండడం కూడా రమేశ్ ఈ ప్రమాదం నుంచి బయటపడడానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. సీట్ మ్యాప్ ప్రకారం.. బోయింగ్ 787-8 విమానాల్లో ఎకానమీ క్లాస్‌లో మొదటి వరుసలో ఉన్న ఆరు సీట్లలో 11ఏ ఒకటి. అత్యవసరంగా బయటకి వెళ్లే మార్గాల్లో ఒకదానికి దగ్గర్లో ఉన్న కిటికీ సీటు ఇది. కాగా, ప్రస్తుతం ఎయిరిండియా వద్ద 27బోయింగ్787-8 డ్రీమ్‌లైనర్ విమానాలున్నాయి. రానున్న రోజుల్లో ఈ విమానాలన్నింటినీ భద్రతా పరీక్షలకు పంపే అవకాశాలు ఉన్నాయి.

## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ ఏ-1గా ఉన్నారు. వాస్తవానికి మే 28నే తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ కేటీఆర్‌కు మే 26న ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే విదేశీ పర్యటనకు వెళ్లాల్సి ఉన్నందున తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ నెల 16న విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా%-%ఈ కార్ రేస్‌లో రూ.54.89 కోట్లు దుర్వినియోగం జరిగినట్టు ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఫార్ములా%-%ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి విదేశీ కంపెనీకి డబ్బులు పంపారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే జనవరి 9న కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేసులో ఏ%-%2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ%-%3గా ఉన్న హెచ్ఎండీఏ బోర్డు మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని సైతం ఇప్పటికే ఏసీబీ అధికారులు విచారించారు. జనవరి 8న అర్వింద్‌కుమార్‌ను, జనవరి 9న కేటీఆర్, 10న బీఎల్ఎన్‌రెడ్డిని, అదే నెల 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్‌ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. వీరందరి స్టేట్‌మెంట్ల ఆధారంగా ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులు, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా విచారించారు. తాజాగా కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండడంతో ఈ కేసు దర్యాప్తు తుది దశకు చేరినట్టుగా తెలుస్తోంది. ఏసీబీ నోటీసులు జారీ చేసిన విషయాన్ని కేటీఆర్ సైతం ధ్రువీకరించారు.

## జగన్... నా నుంచి నీకు మరో సవాల్

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్ కు తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. తనపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తల్లికి వందనం' పథకానికి సంబంధించి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని లోకేశ్ ఆరోపించారు. "జగన్... నా నుంచి నీకు మరో సవాల్. తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేశ్ అకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు... ఈ ఆరోపణలను నిరూపించడానికి 24 గంటల సమయం ఇస్తున్నాను... దమ్ముంటే నిరూపించాలి" అని లోకేశ్ సవాల్ చేశారు. ఒకవేళ ఈ ఆరోపణలను నిరూపించలేకపోతే, చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకుని, జరిగిన తప్పును అంగకరించాలని లోకేశ్ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ రకమైన అసత్య ప్రచారాలను ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. నేటి నుంచి తల్లుల ఖాఆలో నగదు జమ అవుతోంది. తల్లికి వందనం పథకంలో అందించే నగదు రూ.15 వేలు కాగా, ఇందులో రూ.13 వేలు విద్యార్థి తల్లి ఖాతాలో జమ అవుతుంది. మిగిలిన 2 వేలు పాఠశాల/కాలేజీ విద్యాభివృద్ధి నిధి నిమితం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ అవుతాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ అణు శుద్ధి కర్మాగారాల్లో అత్యంత ప్రధానమైన నతాంజ్ న్యూక్లియర్ ఎన్‌రిచ్‌మెంట్ ఫెసిలిటీ, డజన్ల కొద్దీ రేడార్ కేంద్రాలు, సర్ఫేస-టు-ఎయిర్ మిసైల్ లాంచర్లు సహా వివిధ నగరాల్లోని 100 లక్ష్యాలపై 330కు పైగా బాంబులు, క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ చీఫ్ హుస్సేన్ సలామీ, ఆర్మీ చీఫ్ మొహమ్మద్ బాఘేరీ సహా నలుగురు సైనిక జనరళ్లు, కనీసం ఆరుగురు అణు శాస్త్రవేత్తలు, ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు మరణించారు. 'ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్' ఎయిర్‌ఫోర్స్ విభాగానికి చెందిన అగ్రనాయకత్వం సమావేశమైన ఒక అండర్‌గ్రౌండ్ కమాండ్ సెంటర్‌పై తమ యుద్ధవిమానాలు చేసిన దాడిలో పలువురు అధికారులు చనిపోయినట్టు ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారులు తెలిపారు. కాగా.. శుక్రవారం రాత్రి సమయంలో కూడా ఇరాన్‌లోని ఫోర్డో అణు శుద్ధి కేంద్రం వద్ద రెండు పేలుళ్లు జరిగినట్టు సమాచారం. ఇరాక్‌తో యుద్ధం తర్వాత.. ఇరాన్‌పై జరిగిన అతిపెద్ద దాడులు ఇవే. నిజానికి ఇజ్రాయెల్ దాడుల ముప్పును ముందే ఊహించి.. నతాంజ్‌లోని తన యురేనియం శుద్ధి కర్మాగారాన్ని ఇరాన్ భూమికి 22 మీటర్ల లోతున, 2.5 మీటర్ల మందం ఉండే కాంక్రీట్ గోడలతో నిర్మించింది. అయినా ఇజ్రాయెల్ దాన్ని బంకర్ బస్టర్ బాంబులతో బద్దలుగొట్టింది. తమ దాడుల్లో ఆ కేంద్రం దెబ్బతిన్నట్టు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఇరాన్ అణు ఇంధన సంస్థ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ కూడా.. నతాంజ్ (ఇరాన్)లోని అణు శుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్ దాడిని ధ్రువీకరించింది. అక్కడ అణుధార్మికత స్థాయులను నిశితంగా పరిశీలిస్తున్నట్టు వెల్లడించింది. ఇక.. తమ దేశంలోని పౌర ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. రక్తపు మరకలు అంటిన చేతులతో ఇజ్రాయెల్ ఈ నేరానికి పాల్పడిందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. తాము చేసిన దాడులకు ప్రతిగా ఇరాన్ 100 డ్రోన్లను ప్రయోగించిందని... వాటిని తమ గగనతలానికి ఆవలే అడ్డుకుని కూల్చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. తాము ఎలాంటి డ్రోన్లనూ ప్రయోగించలేదని.. త్వరలోనే ప్రతీకార దాడి చేస్తామని స్పష్టం చేసింది. ఇక.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని పలు దేశాలు ఖండించాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నేతలు సంయమనం పాటించాల్సిందిగా ఇరు దేశాలకూ సూచించారు. ఇరాన్ అండతో పనిచేసే లెబనీస్ మిలిటెంట్ గ్రూపు హెజ్బొల్లా కూడా.. ఇజ్రాయెల్ దాడులను తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో చనిపోయినవారికి సానుభూతి తెలిపింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలాకాలంగా వ్యతిరేకిస్తూ వస్తున్న ఇజ్రాయెల్.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ దేశం అణ్వాయుధాలను తయారు చేయకుండా ఆపడానికి తాము కట్టుబడి ఉన్నామని చాలాసార్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే.. మూడో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని, మరింత అధునాతనమైన సెంట్రీఫ్యూజ్‌లను ఏర్పాటు చేస్తామని ఇరాన్ గురువారం చేసిన ప్రకటనతో అప్రమత్తమై ఈ దాడులకు పాల్పడినట్టు భావిస్తున్నారు. దాడుల అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనం. "టెహ్రాన్ నియంతలు గడిచిన కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్ నాశనానికి బహిరంగంగా, నిస్సిగ్గుగా పిలుపునిస్తున్నారు. అందుకోసం అణ్వాయుధాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవలికాలంలో ఇరాన్ తొమ్మిది అణుబాంబులు చేయడానికి కావల్సిన శుద్ధి చేసిన యురేనియాన్ని ఉత్పత్తి చేసింది. ఇజ్రాయెల్ మనుగడకే ఇది పెనుముప్పు. ఇరాన్ పాలకుల అణు మారణహోమానికి మా దేశం బలి కాకుండా చూసుకుంటాను" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు, సైనిక స్థావరాలను, ఇరాన్ అణు కార్యక్రమానికి నేతృత్వం వహిస్తున్న అధికారులను, సైనికాధికారులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగినట్టు ఆయన స్పష్టం చేశారు.

# ఇంజనీరింగ్ ఫీజుల పెంపు వాయిదా!



నిర్వహణ, ఇంజనీరింగ్ కాలేజీల కౌన్సెలింగ్ షెడ్యూల్, టీచర్ల సమస్యలు, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, గురుకుల హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఇంజనీరింగ్ ఫీజుల విషయమై సీఎం.. అధికారులను అనేక ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ప్రైవేటు కాలేజీలపై గతంలో వేసిన టాస్క్‌ఫోర్స్ నివేదికలోని అంశాలేంటి? అని నిలదీశారు. ఫ్యాకల్టీ లేకపోవడం, ఇష్టానుసారం సీట్లు పెంచుకోవడం, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తేలిందేంటని ప్రశ్నించారు. అయితే, అధికారులు ఇందుకు సంసిద్ధంగా లేకపోవడంతో సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ముఖ్యమంత్రి వారిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సమీక్షకు వచ్చేటప్పుడు కనీసం అవసరమైన నివేదికలతో రావద్దా?'అంటూ ప్రశ్నించారు. ఫీజులకు, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌కు లింక్ పెట్టడం సరికాదు.. కాలేజీలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాతే ఫీజుల వ్యవహారం చూద్దాం అని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు బిల్లులు విడుదల చేయలేదని యజమానులు తాళం వేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతుంటే కనీసం ప్రభుత్వం దృష్టికి ఎందుకు తేలేదని నిలదీశారు. విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారా? లేదా? అనే అనుమానం కలుగుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కూళ్ళు రీ ఓపెన్ అయిన తర్వాత ప్రభుత్వ స్కూళ్ళల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను అధికారులు వివరించలేకపోవడం కూడా సీఎంను ఆగ్రహానికి గురి చేసింది. బడిబాట కార్యక్రమం ఎక్కడా సజావుగా సాగడం లేదని, టీచర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోలేదని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలాచోట్ల పుస్తకాలు, దుస్తులు అందడం లేదని విమర్శలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై కూడా సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రైవేటు స్కూళ్ళల్లో 25 శాతం ఉచిత సీట్లు ఇచ్చే అంశంపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సీఎం ప్రస్తావించారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు

అమరావతి: 'సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ అభివర్ణించారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ 'ఎక్స్' వేదికగా శుక్రవారం ఆయన పోస్టు చేశారు. 'నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు సుప్రీంకోర్టు గట్టిగా బుద్ధిచెప్పింది. కొమ్మినేని అరెస్టు ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛకు తీవ్ర భంగకరమని సుప్రీంకోర్టు చెప్పడం ముదావహం' అని పేర్కొన్నారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. 'అమరావతి నిర్మాణం పేరిట రూ.వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి, చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్ ద్వారా పథకం ప్రకారం విష ప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు. ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని 'సాక్షి' మీడియా యూనిట్ ఆఫీసుల మీద, కార్యాలయాల మీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబు తన తప్పు తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీకి, 'సాక్షి' మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడడంతోనే ఆయన రాజకీయ లబ్ధి కోసం ఈ కుట్ర పన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటుకావు. సత్యమేవ జయతే' అని పేర్కొన్నారు. ద

## ఏపీలో రేపు పిడుగులతో కూడిన వర్షాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వర్ష సూచన వెలువరించింది. ఉపరితల ఆవర్తనం మరియు ద్రోణి ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ఫలితంగా, శనివారం (రేపు) రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్నిచోట్ల చెదురుమదురుగా భారీ వర్షాలు కూడా నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఏపీఎస్‌డీఎంఏ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ... ద్రోణి ప్రభావం వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలబడరాదని ఆయన సూచించారు.

## ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ



ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఫార్ములా-ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

# నేను ఆలమూరులో ఎవరి భూములు ఆక్రమించలేదు...

- పని కట్టుకుని అసత్య ఆరోపణలు చేయొద్దు ● సక్రమంగా అన్ని హక్కులు ఉన్న భూములు మాత్రమే కొన్నా
- కె ఎం షఫీ వుల్లా,మాజీ ఎంపీ కెఎం సైపుల్లా కి సంబంధించిన సక్రమమైన భూములే మా కళాశాలకు కొనుగోలు చేశా
- ఇందులో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు సంబంధించిన భూములు లేవు
- నా ప్రతిష్టకు భంగం కలిగించే వ్యవహరిస్తూ నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం,వజ్ర భారతి జూన్ 13:** ఎంతో వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఒక ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ కళాశాల,మరియు హార్టికల్చర్ కళాశాలను స్థాపించాలనే లక్ష్యంతో, కే యం షఫీవుల్లా,కేఎం సైపుల్లా మాజీ ఎంపీ కి సంబంధించిన అన్ని హక్కులు కలిగిన,వారి పూర్వీకుల ఆస్తి 204 ఎకరాలు శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా,ఆ కళాశాల నిర్మాణానికి ఈ భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.మొదటి దశలో 117 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 50 14 /2016,రెండవ దశలో 86.99 ఎకరాలు డాక్యుమెంట్ నెంబర్ 7779/2016 లో, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపై భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కే యం షఫీవుల్లా, కే యం సైపుల్ల,వాళ్ళ నాన్న మాజీ ఎంపీ రహమతుల్లా కుటుంబానికి చెందినవారని,వారిది ఎంతో ఉన్నతమైన కుటుంబమని,వారు నవాబుల కుటుంబం నుంచి వచ్చిన కుటుంబమని,పేదల కడుపు కొట్టి ఎవరి భూములు తీసుకోవలసిన అవసరం %ఓ%ఆ కుటుంబానికి గాని,నాకు కానీ అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.మరీ ముఖ్యంగా కే యం షఫీవుల్లా,కేఎం సైపుల్ల లాంటి వాళ్లు ఎంతో ఉన్నతమైన కుటుంబానికి చెందిన,వారి ఆస్తులు ఒక మంచి కలశాల నిర్మాణానికి ఆలమూరు వద్ద వారి హక్కు కలిగిన 204 ఎకరాల భూమిని,మా సంస్థ అయిన శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కి ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. అయితే ఈ భూములు పరిశీలించిన తర్వాత,వీటికి కొనకముందే అప్పటి జిల్లా కలెక్టర్ కోన శశిధర్,ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్,విఆర్ఓ, సర్వేయర్ ద్వారా ప్రభుత్వ రికార్డులు పరిశీలించిన తర్వాతనే,ఇవి సక్రమైనవే అని రెవెన్యూ యంత్రాంగం ఇచ్చిన ఆదేశాల ప్రకారమే,వాటిని ఆ కళాశాల నిర్మాణానికి శ్రీ బాలాజీ సొసైటీ ద్వారా కొనడం జరిగిందని తెలిపారు.ఈ భూముల్లో ఏ ఇతరులకు సంబంధం లేదని స్పష్టం చేశారు.వారు ఆరోపిస్తున్న వాటిలో ఎస్సీలకు,కానీ ఎస్టీలకు కానీ, బీసీలకు సంబంధించిన భూములు లేవని,అలాంటి భూములు ఆక్రమించుకోవాల్సిన అవసరము కూడా నాకు లేదని తెలిపారు.. ఎస్సీల భూములు ఆక్రమించానని ఆరోపణ చేశారు.నేను ఎస్సీ,ఎస్టీ, బీసీలకు సహాయం చేసే వ్యక్తినే కానీ,వారి భూములు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదన్నారు.నా సొంత గ్రామమైన పల్లెవాండ్లపల్లిలో నా స్వంతమైన 5 ఎకరాల భూమిని,ఎస్సీల ఇళ్ల స్థలాలకు కోసం ఉచితంగా దానం చేయడం జరిగిందని తెలిపారు. ఇలా ఎస్సీల,ఎస్టీ ,బీసీ భూమిని ఆక్రమించుకోవాల్సిన అవసరం లేదని,అలాంటివి నా జీవిత చరిత్రలో లేదని స్పష్టం చేశారు. జూన్ 12న ఆలమూరు చెందిన ఇద్దరు,ముగ్గురు వ్యక్తులు అనంతపురం ప్రెస్ క్లబ్ బుక్ వచ్చి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మా భూములు ఆక్రమించారని నాపైన,నా కళాశాల పైన నా భూములపైన చాలా సార్లు పదేపదే ఆరోపణ చేస్తూ వస్తున్నారన్నారు.కాబట్టి వాటిలో నిజం ఎంత అన్నది తెలియజేయాల్సిన బాధ్యత నా పైన ఉందిని మాజీ మంత్రి పల్లె తెలిపారు. ఈ ఆరోపణ చేస్తున్న వారిలో మాకు 1976 లో ల్యాండ్ సీలింగ్ లో పట్టాలు ఇచ్చారని చెబుతున్నారు. అయితే నేను ఈ భూమి కొనుగోలు చేయక ముందు,గతంలో జరిగిన విషయాలు ఒకసారి క్షుణ్ణంగా



పరిశీలిస్తే..ఏలూరు వెంకన్న అనే వ్యక్తి ఏమాత్రం సంబంధం లేని భూములను ల్యాండ్ సీలింగ్ కింద చూపించారు.ఈ ల్యాండ్ సీలింగ్ కింద ఇచ్చిన వాటికి పట్టాలిపించారు.వీటిపై కేఎం షఫీవుల్లా,కేఎం సైపుల్లా మాజీ ఎంపీ ల్యాండ్ రిఫార్మ్స్ అథారిటీ ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్ళడం జరిగిందని,అయితే ఏలూరు వెంకన్న సరెండర్ చేసిన భూములు కే యం షఫీ వుల్లా మరియు కేఎం సైపుల్లాకు,భూమిపై హక్కులు కలిగి ఉన్నాయని,మరి ఇతరులెవరికి ఆ భూములు చెల్లవని, ఆ పట్టాలు కూడా రద్దు చేస్తూ 24 /5/ 1988 ల్యాండ్ రిఫార్మ్స్ అథారిటీ ట్రిబనల్ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆ తరువాత వేలూరి వెంకన్న తదుపరి హైకోర్టుకు వెళ్లినప్పటికీ అక్కడ కూడా,ఇవి చెల్లవని తీర్పు ఇవ్వడం జరిగిందని,తదుపరి వ్యక్తులు స్థానిక అనంతపురం అప్పటి ఆర్డీవో మధుసూదన్ కి కూడా అప్పీలు చేసుకోవడం జరిగిందని,ఆర్డీఓ మధుసూదన్ 19/12 22 న, డి ఐ ఎస్ నెంబర్ డి 2బి బి1004/2022 వీటిపై విచారం చేసి,శ్రీబాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కళాశాల కొన్న భూములు సక్రమమైనవే అని నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కళాశాల ఆధీనంలో ఉన్న భూముల్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సంబంధించిన భూములు లేవని నివేదికలు కూడా ఆర్డీఓ ఇవ్వడం జరిగిందన్నారు.ఆ తర్వాత ఓ నాయకుడు సాక్షిలో వచ్చిన కథనం ఆధారంగా,అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేయడంతో,వీటిపై విచారణ చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని, స్థానిక తహసిల్దార్ ఈ భూములపై విచారణ చేసి,22/12/2020 న ఈ భూములు కేం షఫీ ఉల్లా, సైపుల్ల వారి హక్కు కలిగిన భూమిని శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కొనుగోలు చేసిన భూమి సక్రమైనదే అని,ఇతరుల భూమి లేదని అప్పటి తాహసిల్దార్ కూడా ఈ విచారణ లో నివేదికలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.అంతే కాకుండా అప్పటి జిల్లా కలెక్టర్ ఈ భూములు ప్రభుత్వ అసైన్డ్ భూమి కాదు,ఏ ఇతర వ్యక్తులకు సంబంధించింది కాదనీ, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కేం షఫీ వుల్లా, సైపుల్లా నుంచి కొనుగోలు చేసిన భూమి అని ,కలెక్టర్ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం ద్వారా అన్ని సక్రమమని నివేదికలు ఇచ్చినప్పటికీ కూడా,పదే పదే మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి పైన,శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీపైన కొందరు వ్యక్తులు, పనికట్టుకుని లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని సూచించారు.

**మాపై అక్రమ కేసులు పెట్టారని వారు చేసిన ఆరోపణలు నిజం కాదు**

శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నడుస్తున్న కళాశాలలో, ఇతరులకు సంబంధించిన ఎవరి భూమి లేదని న్యాయస్థానాలు, జిల్లా రెవెన్యూ అధికారులు స్పష్టంగా తగిన ఉత్తర్వులు నివేదికలు ఇచ్చినప్పటికీ,ఇంకా పదేపదే తమకు పట్టాలు ఇచ్చారని కళాశాల భూముల్లోకి అక్రమంగా ఎంతో దౌర్జన్యంగా చొరబడి, కళాశాలకు సంబంధించిన ప్రహరీ ఫెన్సింగ్ వాటికి సంబంధించిన 328 స్తంభాలు,1,80,000 విలువచేసే ఆస్తిని నష్టపరచడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా కళాశాల సిబ్బందిపై కూడా వారు దౌర్జన్యంగా దాడి చేయడం జరిగిందని,ఈ విషయంపై అప్పటి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు.ఈ కేసులో వారు కోర్టుకు వెళ్ళడం జరిగిందని,అంతే తప్ప ఈ భూములపై కాదని,ఇవి జరిగిన వాస్తవమైన విషయాలని తెలిపారు.ఈ కొందరు వ్యక్తులు లేనిపోని వ్యక్తుల మాటలు నమ్మి, వారి ప్రోద్భలంతో నాపై అనవసర ఆరోపణలు చేస్తూ,వీటిని అంటగట్టి కొందరి అమాయకులను బలి చేస్తున్నారన్నారు.వీరి వెనుక ఉన్న వ్యక్తులకు ఒకటే చెబుతున్నా,పల్లె రఘునాథ్ రెడ్డి అనే వ్యక్తి కాదు ఒక వ్యవస్థ లక్షలాది మంది విద్యార్థులకు చదువు చెప్పిన వ్యక్తిని,నీతి నిజాయితీతో సమాజంలో ఒక గౌరవమైన స్థానంలో ముందుకు పోతున్నానన్నారు.నీతి తప్పి బతకాల్సిన అవసరం లేదని,నేను కళాశాలల కోసం కొన్న భూములు ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం,అన్నీ లీగల్ గా చూసుకున్న తర్వాతనే సక్రమమైన భూములు అని నిర్ధారించుకున్న తర్వాతనే, కొనుగోలు చేశాను తప్పితే,ఎవరి భూములు ఆక్రమించాల్సిన అవసరం లేదన్నారు.ఎవరికైనా ఇంకా అనుమానం ఉంటే నా కళాశాల భూములు ఎవరైనా పరిశీలించుకోవచ్చునని,అన్ని రికార్డులు సక్రమంగానే నా వద్ద ఉన్నాయన్నారు.పేదల భూములు ఆక్రమించుకోవాల్సిన గత్యంతరం నాకు ఎప్పుడు పట్టలేదని,కేవలం నా ప్రతిష్టకు భంగం కలిగే విధంగా పదేపదే లేనిపోని ఆధారాలు,లేని విషయాలను కొన్ని మీడియా ద్వారా, సోషియల్ మీడియాలో కొందరితో చెప్పించడం పనికిమాలిన చర్య అని పేర్కొన్నారు.ఇకపై నా వ్యక్తిగత ప్రతిష్టకు,నా కళాశాలల ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే, అలాంటి వ్యక్తులపై చట్ట ప్రకారం న్యాయస్థానాల ద్వారా చర్యలు తీసుకునేందుకు వెనకాడనని, ఎవర్నీ ఉపేక్షించే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పల్లె రఘునాథ్ రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి వ్యక్తో సమాజానికి,రాష్ట్ర ప్రజలకు, పుట్టపర్తి నియోజవర్గ ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ముఖ్యంగా కొందరికి సూటిగా చెప్తున్నా,నా మంచి తనం చేతకాని తనంగా భావించవద్దని తెలిపారు. అదే పనిగా నా ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా,కొంతమంది ప్రోత్బలంతో వెనక ఉండి కుల సంఘాలను అడ్డంపెట్టుకుని, కరపత్రాల ద్వారా సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తే, సహించే ప్రసక్తే లేదని హేచ్చరించారు.అలాంటి వారిని ఉపేక్షించనని,తప్పుడు ప్రచారాలు చేస్తే ఎవరిని కూడా వదిలిపెట్టనని, చట్టపరంగా చర్యలు తీసుకుంటాని,సివిల్ యాక్ట్ ప్రకారం వారిపై అన్ని విధాలుగా ముందుకు వెళ్తానని,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియా ప్రజలకు వాస్తవాలు ద్వారా వెల్లడించారు.



## రాబోయే కాలంలో ప్రపంచంలో భారతదేశ ము అగ్ర దేశంగా ఉంటుంది - భారతీయ జనతా పార్టీ

**వజ్ర భారతి : 13, జూన్: కూనవరం : ( రిపోర్టర్ బాబ్జి ):** భారత దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ గత 60,ఏళ్ళు పైగా అవినీతిలో భారతదేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నెట్టగా 11,ఏళ్ల నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ప్రపంచంలో నాలుగవ స్థానానికి గా అభివృద్ధి చేసి చూపెట్టిందని, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం.వెంకయ్య బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల. రామారావు పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ పార్టీ నాయకులు పూనెం. సురేష్ అధ్యక్షతన పెద్దార్కూరు గ్రామంలో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా గ్రామంలో బిజెపి పార్టీ 11, సంవత్సరాలు పూర్తి అయిన నరేంద్ర మోదీ ప్రభుత్వం విజయ సంకల్ప యాత్రలో గాను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.బిజెపి కూటమి ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో విప్లవాత్మక అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. దేశంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మధ్యతరగతి ప్రజల ఆర్థిక మనుగోలు శక్తిని బిజెపి పెంచిందన్నారు.పోలవరం నిర్వాశి తులకు పూర్తి న్యాయం బిజెపి పార్టీ చేసింది అన్నారు. ఈ సదస్సులో స్థానిక మాజీ సర్పంచ్ చిచ్చడి. నారాయణ మండల కన్వీనర్ కరక. పవన్ కుమార్ .జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శినోముల. సత్యనారాయణ. అంగర. రామకృష్ణ పార్టీ సీనియర్ నాయకులు.అంగర. నటరాజ్, హిమాం. సాహెబ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లజర్ల జనసైనికుల వితరణ!

### ఐ.టి కో ఆర్డినేటర్ సత్య నాయకత్వంలో సిరంజీలు అందజేత



నల్లజర్ల , వజ్రభారతి, జూన్ 13 : సేవా కార్యక్రమాలతో పాటు దాతృత్వాన్ని చాటుకుని నల్లజర్ల జనసైనికులు మరొక్కసారి అందరి మన్ననలు అందుకున్నారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రికి అనునిత్యం అవసరమైన ఇన్సులిన్ సిరంజీల కొరత విషయాన్ని తెలుసుకున్న నల్లజర్ల జనసేన నాయకులు తక్షణమే స్పందించారు. జనసేన గోపాలపురం శాసనసభ నియోజకవర్గం ఐ.టి విభాగం కో ఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య నాయకత్వంలో నల్లజర్ల జనసైనికులు గుండుమోగుల సోమేశ్వరరావు, తాటికొండ కేదారేశ్వరరావు, అచ్యుత ప్రసాద్, ఉన్నమట్ల సాయి గంగాధర్, కోడూరు తరుణ్ ఒక్కటై కలిశారు. వీరు దాదాపు ఐదు వేల రూపాయల వ్యయంతో 10 ఇన్సులిన్ సిరంజి బాక్స్ లను కొనుగోలు చేసి నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావుకు శుక్రవారం అందజేశారు. కుక్కకాట్లు, కోతికాటు తదితరాల కోసం వినియోగించే ఇన్సులిన్ సిరంజీలను ఆసుపత్రికి ఇచ్చి జనసేన నాయకులు ఎంతగానో తమకు సాయపడి వారి దాతృత్వాన్ని చాటుకున్నారని వారిని డాక్టర్ గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అదనపు వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నేమాని వేంకట శాస్త్రి, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 న తణుకులో అగ్రిగోల్డ్ బాధితుల జిల్లా సమావేశానికి తరలిరండి..

### అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తిరుపతిరావు..




**తణుకు, వజ్రభారతి,జూన్ 13 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 15 వతేదీ ఆదివారం తణుకులో జరుగనున్న అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సమావేశానికి కష్టమర్స్, ఏజెంటులు అధికసంఖ్యలో తరలిరావాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తిరుపతిరావు కోరారు. శుక్రవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్య భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ యాజమాన్యం మోసానికి గురై తీవ్రంగా నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ సహకారంతో గత 10 సంవత్సరాలుగా నిర్విరామంగా ఉద్యమిస్తున్నామన్నారు. ఉద్యమ ఫలితంగా 10 వేలు 20, వేలు రూపాయల లోపు డిపాజిట్ల సొమ్ము పొందడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన బాధితులకు సుమారు రూ 3 వేల 400 కోట్ల చెల్లించవలసి ఉందన్నారు. బాధితులకు పూర్తి న్యాయం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులతో కమిటీలు ఏర్పాటుకు, కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. ఇప్పటికే ఒత్తిడికి గురై ఆరువందల మంది చనిపోయారని ఇంకా ఎవరు చనిపోకుండా త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు.సీపీఐ జిల్లా కార్యదర్శి, అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించవలసిన డిపాజిట్ల సొమ్ముకన్నా అగ్రిగోల్డ్ ఆస్తులు నాలుగు రెట్లు అధికంగా వున్నాయని ప్రభుత్వం అగ్రి ఆస్తులు స్వాధీనం చేసుకుని బాధితులకు తక్షణ న్యాయం అందించాలన్నారు. అగ్రి ఆస్తులు మాఫియా చేతుల్లోకి పోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే వందలాది ఎకరాలు కబ్జాదారుల అధీనంలో వున్నాయని తక్షణమే కబ్జాదారుల నుంచి భూములు.స్వాధీనం చేసుకోవాలని భీమారావు డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు,అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి వై. నాగలక్ష్మి, నూనె రామశ్రీను,జి. కొండయ్య, పి.శ్రీనువాసు, పి. పాల్ సింగ్, జె.వెంకటసత్యనారాయణ,నూనూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో నకిలీ ఇంటి పట్టాలు అనుబంధ పత్రాల అలజడి

- పేదల ఇంటి స్థలాల్లో డాన్ ఆకృత్యాలు
- నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలతో హల్చల్
- పదవి విరమణ (రిటైర్డ్ ) చేసిన తహసిల్దార్ పేరుతో నకిలీ వాస్తవ సర్టిఫికెట్ అలాగే అనుబంధ పత్రం
- ఇది ఎలా సాధ్యం ఇలాంటివి ఇంకా ఎన్నో పుట్టించిన లేడీ డాన్
- బద్వేలు మున్సిపాలిటీ 1779 1779-1 సర్వే నెంబర్లలో భారీ నకిలీ అనుబంధ పత్రాలు ఇంటి స్థలాలు పట్టాలు నకిలీ వాస్తవ పత్రాలు
- అనేక ఇబ్బందులు పడుతున్న హక్కుదారులు

**బద్వేలు,వజ్ర భారతి ప్రతినిధి, జూన్ 13:** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లేడీ డాన్ ఆకృత్యాలు ఇటీవల మరింత పెరిగిపోయాయి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ సర్టిఫికెట్లు తయారు చేయించి అసలు హక్కుదారుల పై జులూమ్ చేస్తున్నారు అధికార పార్టీ అండతో డాన్ ఇటీవల మరింత రెచ్చిపోతున్నారు బద్వేల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆ డాన్ ఎవరు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. బద్వేలు పట్టణంలోని పలు సర్వే నెంబర్లలో ఈ డాన్ నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేయించి హక్కుదారులపై ప్రతాపం చూపుతున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు బాగా తెలుసు ముఖ్యంగా బద్వేల్ పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలోని 1779-1 సర్వే నెంబర్లు తాజాగా నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు వచ్చింది 62 ప్లాట్ నెంబర్ పేరుతో నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టించారు ఈ ప్రాంతంలో మూడు సెంట్లు 30 లక్షల రూపాయలు పైగా విలువ చేస్తుంది విలువైన ఇంటి స్థలాలపై నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేస్తున్నారు ఇదంతా లేడీ డాన్ ఘనత అని చెప్పాలి ముఖ్యంగా కొన్ని సంవత్సరాల క్రితం పదవి విరమణ చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పేరుతో వీటిని పుట్టించడం విశేషం. 62 ప్లాట్ నెంబర్ సంబంధించి 24-6-2010 లో అనుబంధ పత్రం ఒక మహిళ పేరుతో ఇచ్చినట్లు తయారు చేయించారు 2020 లో వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు మరో నకిలీ సర్టిఫికెట్ తయారు చేశారు విశేషం ఏమంటే నకిలీ వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు సంతకం చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పది సంవత్సరాల క్రితమే పదవి విరమణ చేశారు ఆ తాసిల్దార్ సంతకంతో నకిలీ అనుబంధ పత్రము వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు రావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇలాంటి నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు ఎన్నో ఉన్నాయి ఇందుకు ప్రధాన కారణం లేడీ డాన్ అని తెలుస్తుంది సంబంధిత అధికారులు నిజాయితీగా ఆ డాన్ పై చర్యలు తీసుకొని హక్కుదారులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు



# గత ఐదేళ్ల వైసిపి పాలన అధోగతి ...

## ఏడాది కూటమి ప్రభుత్వం సుపరిపాలన ..మాజీ మంత్రి , ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

పెనుమంట్ర , వజ్రభారతి, జూన్ 13 , పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : గత ఐదేళ్ల వైసిపి పాలనలో, అరాచకం, విధ్వంసాల పాలన సాగిందని ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మార్టేరు గ్రామంలో పల్లె పల్లెకు మన పితాని సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అధికారంతో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కోటమి పాలన సుపరిపాలన అందిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని కితాబ్ ఇచ్చారు. ప్రజలకు జన రంజిక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చాను సూపర్ సిక్స్ పథకాలను ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు జులై నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిత్యంతో ఉన్నారని అన్నారు భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం. వృద్ధులకు దివ్యాంగులకు మంచాన్ని పట్టిన రోగులకు పింఛన్లు పెంచి ఇచ్చామని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం ఇస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్క పెట్టకు 15 వేల రూపాయలు బ్యాంకులో జమవుతున్నాయని వెల్లడించారు. ఇంటి పడిన పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు తీస్తున్నాయని, అమరావతి రాజధాని పనులు వేగవంతంగా సాగుతున్నాయని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సూపర్ ఫైన్ బియ్యాన్ని ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అమరావతి రాజధాని నిర్మాణాన్ని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి బ్యాచ్ వేశ్యల రాజధానిగా సాక్షి మీడియాలో చర్చ వేదిక జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. బే షరతుగా జగన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియా ప్రచారాలను నిలుపుదల చేయాలని కోరారు. మార్కెట్ గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ విషయంలో అవినీతి జరిగిందని విచారణకు ఆదేశించామని చెప్పారు కోనా కృష్ణవేణి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల తీసుకుని వైసీపీ నాయకుడుఇల్లు నిర్మించలేదని పితాని సత్యనారాయణకు ఫిర్యాదు చేసింది. మార్టేరులో రజకులకు కేటాయించినచెరువును అమ్ముకునిదుర్మార్గపు రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. ఇళ్ల పట్టాలకు వసూళ్ల చేసిన సొమ్మును వెనక్కి ఇవ్వాలని లేకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దిగమర్రు -కొవ్వూరు హైవే రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని, వశిష్ట గోదావరిపై పి గన్నవరం నుండి కోడేరు వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మార్టేరు కేంద్ర బిందువు అవుతుందన్నారు. మార్టేరు తోక పేట నుండి కొట్టాల పరవరుకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మార్తేరు తోక పేట వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లిరామి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి కోనాల శ్రీనివాసరెడ్డి,, మండల తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకర్ రావు క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతారామిరెడ్డి, తేతలి రాజారెడ్డి జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, ఆలీ, బిజెపి మండల అధ్యక్షులు రవి, నీటి సంఘం అధ్యక్షులుఇందుకూరి వెంకట నరసింహరాజు, కడలి ఏడుకొండలు సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశ్నిస్తే గొంతు నొక్కేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటే మురళి కృష్ణంరాజు

శంఖవరం వజ్ర భారతి ప్రతినిధి( అన్నవరం దేవస్థానం రిపోర్టర్ ఎం వీరబాబు) జూన్ 13 : కాకినాడ జిల్లా అన్నవరం ప్రశ్నిస్తే గొంతు నొక్కేయడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అలవాటని సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై అక్రమ కేసు బనయించడం బాధాకరమని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు ఈ సందర్భంగా మీడియా ప్రకటన విడుదల చేస్తూ డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యంగం ముందు రెడ్ బుక్ రాజ్యంగం వేధింపులు చెల్లవు కొమ్మినేని అక్రమ కేసు విషయంలో ఇది తేట తెల్లమైంది సుప్రీం తీర్పు రెడ్ బుక్ రాజ్యాంగానికి చెంప చెల్లు మనేలా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని అన్నారు మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా కొమ్మినేని శ్రీనివాసరావు ని అక్రమంగా తెలంగాణలో అరెస్టు చేసి 331 కిలోమీటర్ల దూరం తిప్పి ఆంధ్రప్రదేశ్లో రిమాండ్ చేసారు.. కొమ్మినేని సీనియర్ జర్నలిస్టు ఆయనకు ఎలాంటి నేర చరిత్ర లేదు.70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ అలాంటి ఆయనను చాలా ఇబ్బంది పెట్టారు.. ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. వాక్ స్వాతంత్రానికి భంగం కలిగిస్తున్నారు. అక్రమ అరెస్టుతో ఆయన జీవించే హక్కుకు భంగం కలిగింది.. అధికార బలంతో అలాంటి మంచి వ్యక్తిని ఇంత ఇబ్బంది పెట్టిన ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయి.. ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం పక్కనపెట్టి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలనీ ఏది ఏమైన సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తున్నామని మురళి కృష్ణంరాజు అన్నారు.





## ఏ.డీ./డీఐ పిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన పద్మజ !

**బద్వేలు, వజ్ర భారతి ప్రతినిధి ,జూన్ 13:** వైయస్సార్ కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా పద్మజ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా లో సహాయ సంచాలకులు (ఏ.డి.)గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఐ.ఈ శ్రీనివాస రావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్,ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.

## చెరువులు, కాలువలు గట్లపైన గల ఆక్రమణలు గుర్తించి తొలగించుటకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

భీమవరం , వజ్రభారతి , జూన్ 13, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : జిల్లాలోని కాలువలు, చెరువులు, గట్లు ఆక్రమణలను గుర్తించి తొలగించుటకు కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వాచ్ డాగ్ కమిటీ సభ్యులు , రెవిన్యూ డివిజన్ అధికారులతో ఆక్రమణదారుల నుండి కాలువలు, చెరువులు ట్యాంక్ గట్లు రక్షణ కోసం జిల్లాస్థాయి వాచ్ డాగ్ కమిటీ సమీక్ష సమావేశమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని చెరువులు, కాలువలు గట్లపైన గల ఆక్రమణలు గుర్తించి తొలగించుటకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఫ్యాక్టరీలు, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారాలు, సెప్టిక్ ట్యాంకులు వలన మంచినీటి కాలువలు, చెరువులు కలుషితంమయ్యే ప్రదేశాలను గుర్తించి తొలగించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సంబంధిత శాఖల అధికారులును ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 6,892 అక్రమణలకు గాను రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన 350.38 ఎకరాలు ఆక్రమణలను గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ నెలాఖరు నాటికి ఆక్రమణలను పూర్తిస్థాయిలో గుర్తించాలని, ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జూలై నెల నుండి మూడు నెలల కాలంలో జిల్లాలో ఆక్రమణలన్నీ తొలగించే చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువలు చెరువులు ఏ ప్రదేశంలో పొల్యూషన్ కు గురవుతున్నాయో గుర్తించి సంబంధిత శాఖలకు తెలియజేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారికి సూచించారు. మున్సిపల్, పంచాయతీ శాఖలు సంబంధించిన ఆక్రమణలు ఆయా శాఖలు తొలగించే చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ కి సంబంధించిన ఆక్రమణలను సంబంధిత తహసిల్దార్ ద్వారా తొలగించే కార్యక్రమము చేపట్టాలని అన్నారు. ఈ కార్యచరణకు సంబంధించి ప్రతి నెల నాలుగో శనివారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, ఏసీబీ శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ సిహెచ్ రవికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎనాలిస్ట్ తేజస్వి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు మున్సిపల్ కమిషనర్లు, రామచంద్రారెడ్డి, ఎం ఏసుబాబు, టి.రామ్ కుమార్, బి విజయ సారథి, ఎం.జి కృష్ణమోహన్, మున్సిపల్, ఇరిగేషన్, డ్రైన్స్, డి ఈ లు, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ

**తాడేపల్లిగూడెం , వజ్రభారతి, జూన్ 13, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** సుబ్బారావు పేట 5 వార్డ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ సుబ్బారావుపేట ఐదవ వార్డు ఇన్చార్జి యర్జాడ అనిల్ కుమార్ ఐదవ వార్డ్ గ్రామ సచివాలయం మహిళా పోలీస్ స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జ్యోతి, విద్యార్థులకు అందజేసారు .ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒకే కుటుంబంలో ఎంతమంది చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందజేయడం జరుగుతుందని చెప్పారు . డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి సన్నబియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని , ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివించాలని ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని కే కుమారి, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు, ఎస్ కే బాల ఈశ్వరయ్య, ఎం చంద్ర కుమారి, అంగన్వాడి టీచర్ సత్యవతి, నాగలక్ష్మి, రత్నకుమారి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగానికి ఎదురుదెబ్బ

### న్యాయస్థానం లో న్యాయం గెలిచింది

### వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,(ప్రత్తిపాడునియోజకవర్గంఇంచార్జ్ ఎం.రాజశేఖర్) జూన్.13:- రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి సుప్రీం కోర్టులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అక్రమ అరెస్టు కేసులో ఎదురుదెబ్బ తగిలిందిని, జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ ను తక్షణమే విడుదల చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమని నియోజకవర్గ వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి పొలిటికల్ అఫైర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసం లో అన్నవరం, సిరిపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు ముద్రగడ గిరిబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ పార్టీని బలోపేతం చేసే విదంగా పనిచేయాలన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం లో అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సరమర్ల మధు బాబు, గణేశుల లక్ష్మణ స్వామి, గొల్లపల్లి కాశి, మాజీ సర్పంచ్ మజ్జూరి సూర్యనారాయణ, మజ్జూరి రామలింగేశ్వరరావు, సోము సూర్యుడు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు

**బద్వేలు,వజ్ర భారతి ప్రతినిధి ,జూన్ 13:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో కలిసి యువ నాయకులు రితేష్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సంక్షేమం,అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# ఏడాదిలో 250 మందికి రూ. 3.50 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్

## దరఖాస్తు చేసుకున్న వారిలో 98 శాతం మందికి లబ్ధి

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ





**తణుకు, వజ్రభారతి, జూన్ 13:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తణుకు నియోజవర్గంలో సుమారు 250 మందికి రూ. 3.50 కోట్ల మేర సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంతోమంది ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం పొందాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అప్పటి నేతలు వాటిని బుట్ట దాఖలు చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తణుకు పట్టణంతోపాటు రూరల్ మండలంలో 22 మందికి రూ. 20.54 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. శుక్రవారం కూటమి కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో లేని శాస్త్ర చికిత్సలకు సంబంధించి ఖర్చు చేసిన నిధులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల్లో 98 శాతం లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేసినట్లు వెల్లడించారు. పేద, దిగువ, మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అర్హత కలిగి ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో లబ్ధి పొందలేని వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రిలీఫ్ ఫండ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు ,తణుకు పట్టణం 4వ వార్డ్ కి చెందిన జక్కంశెట్టి నాగమణి అనారోగ్య కారణంతో బాధపడుతుంటే రూ.10 లక్షల ఆర్థిక సాయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నాగమణికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10 లక్షల రియంబర్స్మెంట్ ఇప్పించడం జరిగింది అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం



ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం రాజశేఖర్ ) జూన్. 13:- ఏలేరు నది ఒడ్డుపై వేంచేసి ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి అనుబంధ ఆలయం అయినా సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గత వారం రోజుల నుండి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి పుష్ప యాగంతో ఈ మహోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా అన్నవరం స్వామి వారి ఆలయ ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో స్వామివారు కలలోకి వచ్చి మీ కళ్యాణానికి విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు, మరి నా కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టండి అని చెప్పడంతో ఇదే విషయాన్ని అన్నవరం దేవస్థానం అధికారులకు తెలియజేయడంతో వారు ఏలేశ్వరం సత్యదేవుని ఆలయంలో కళ్యాణం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారని తెలిపారు. దీంతో ఆహార పదార్థాలు అన్నవరం దేవస్థానం వారి వద్ద నుండి ప్రతి సంవత్సరం ఏలేశ్వరం దేవాలయం తీసుకువచ్చి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్, ఈవో ఈ సుబ్బారావు ఆదేశాలతో ఏలేశ్వరం దేవాలయం కళ్యాణ ఉత్సవాలతో పాటు సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్నవరం దేవస్థానం ఆలయ ఇన్స్పెక్టర్ గణపతి, కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూదీ నారాయణస్వామి,ఆలయ ప్రధాన అర్చకులు పొన్నూరు సత్యనారాయణ,పొన్నూరు బుజ్జి, ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,విశ్వహిందూ పరిషత్ మహిళా సభ్యులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు.

## అంతర్ జిల్లా నేరస్తుడ్ని అరెస్టు చేసిన జిల్లా పోలీసులు



తాడేపల్లిగూడెం, వజ్రభారతి, జూన్ 13, పశ్చిమగోదావరి జిల్లా: రాత్రి సమయాలలో ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన నూతన మోటార్ సైకిళ్ళను లక్ష్యంగా చేసుకుని, వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరస్తుడ్ని జిల్లా పోలీసులు అరెస్టు చేసారు. వివిధ జిల్లాల్లో దొంగిలించబడిన రూ 13 లక్షల విలువ గల 9 మోటార్ సైకిళ్ళు తాడేపల్లిగూడెం టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఎలా ఉన్నాయి .క్రైమ్ నెంబర్ 195/2025 యు/ఎస్.303(2) బిఎన్ఎస్ ఆఫ్ తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్. అరెస్టు కాబడిన నిందితుని వివరములు: పూతి ప్రసాద్ ఏ పెరుమళ్ళ దాలయ్య, తండ్రి. నరసింహులు, వయస్సు : 58 సం., కులం: రెల్లి, 12 పంపుల సెంటర్, కొత్తపేట, ఏలూరు. ఇటీవల కాలంలో తాడేపల్లిగూడెం పట్టణంలో జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి ఆదేశానుసారం తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డిఎస్పి డి. విశ్వనాథ్ నేతృత్వంలో తాడేపల్లిగూడెం టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఆది ప్రసాద్ ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై పి.నాగరాజు , క్రైమ్ పార్టీ సిబ్బంది కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేయగా, సదరు దొంగతనములకు పాల్పడుతున్న పేరుమల్ల దాలయ్య ఏ పూతి ప్రసాద్ అను అతనిని ఈరోజు తాడేపల్లిగూడెం పట్టణములో పట్టుకుని, విచారణ చేసినారు. సదరు పేరుమల్ల దాలయ్య ఏ పూతి ప్రసాద్ అనే వ్యక్తి గతంలోనూ వివిద జిల్లాలలో సుమారు 100 వరకు నేరాలు చేసి, జైలు శిక్ష అనుభవించి ఉన్నాడు. అతడు ప్రత్యేకించి రాత్రి సమయాలలో పట్టణములలో తిరుగుతూ, కొత్త కొత్త మోటారు సైకిళ్లను వెతికి మరీ దొంగతనములు చేస్తూ ఉంటాడు. ఆ విధంగా తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో-4, తణుకు టౌన్-1, రావులపాలెం-2, గుడివాడ %×% టౌన్-2 వాహనాలు కలిపి మొత్తంగా 4 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 9 దొంగతనములు చేసినట్లు ఒప్పుకోగా, వాటిని రికవరీ చేయటం జరిగింది. రికవరీ అయిన వాహనాలు అన్నీ కూడా సుజికి ఏసెస్ 125 మోడెల్ మోటారు వాహనాలు. సదరు కేసులలో దర్యాప్తు, రికవరీలో ప్రతిభ కనపర్చిన అధికారులు, సిబ్బందిని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ డిఎస్పి డి. విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

## వేటపాలెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్..



**బాపట్ల జిల్లా (వజ్రభారతి)జూన్ 13:** వేటపాలెం నూతన ఎస్సైగా జనార్ధన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నల్లపాడు నుంచి వేటపాలెంకు బదిలీ. గతంలో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఈపురుపాలెం ఎస్సైగా పనిచేశారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై జనార్ధన్ తెలిపారు..



## కొమ్మినేని కేసు బెయిల్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పునుస్వాగతిస్తున్నాం ముదునూరి మురళీ కృష్ణం రాజు

**ప్రత్తిపాడు,వజ్రభారతి,ప్రతినిధి,(ప్రత్తిపాడునియోజకవర్గంఇంచార్జ్ ఎం.రాజశేఖర్)లిజూన్. 13:** డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యంగం ముందు రెడ్ బుక్ రాజ్యంగం వేధింపులు చెల్లవు..కొమ్మినేని అక్రమ కేసు విషయంలో ఇది తేట తెల్లమైంది. సుప్రీం తీర్పు రెడ్ బుక్ రాజ్యాంగానికి చెంప పెట్టు మనేలా చేసింది. గెస్ట్ చేసిన వ్యాఖ్యలకు టీవీ యాంకర్ ఎలా బాధ్యులవుతారు..నవ్వినంత మాత్రానఅరెస్టుచేస్తారాముదునూరి మురళీ రాజు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమంగా తెలంగాణలో అరెస్టు చేసి 331 కిలోమీటర్ల దూరం తిప్పి ఆంధ్రప్రదేశ్లో రిమాండ్ చేసారు కొమ్మినేని సీనియర్ జర్నలిస్టు ఆయనకు ఎలాంటి నేర చరిత్ర లేదు 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ అలాంటి ఆయనను చాలా ఇబ్బంది పెట్టారు ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. వాక్ స్వాతంత్రానికి భంగం కలిగిస్తున్నారు. అక్రమ అరెస్టుతో ఆయన జీవించే హక్కుకు భంగం కలిగిందిఅధికార బలంతో అలాంటి మంచి వ్యక్తిని ఇంత ఇబ్బంది పెట్టిన ఈ ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయి ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం పక్కనపెట్టి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలనీకోరుకుంటున్నాము.ఏది ఏమైన సుప్రీంకోర్టు తీర్పు కు స్వాగతిస్తున్నాము ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు అండ్ ఎం.ఎం.ర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్



**బాపట్ల జిల్లా (వజ్రభారతి)జూన్ 13:** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్దఎత్తున ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివచ్చారు. పెన్షన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు,మహిళలు,ఉద్యోగాల కోసం యువత,సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు.అందరి నుంచి వినతులు,పిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చిన నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు

## శాప్ డైరెక్టర్ గా కొవ్వాసు జగదీశ్వరి కి నియామకపత్రాలను అందజేసిన ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు..

### కొవ్వాసు జగదీశ్వరిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కోచ్ లు



**పోలవరం జూలై 13 ( వజ్రభారతి):** తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ మహిళా నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి కి ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) డైరెక్టర్గా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో ఏలూరు డీఎస్ఏ కు అధికారికంగా వచ్చిన నియామక పత్రంను అందజేసిన ఏలూరు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు,మర్యాదపూర్వకంగా కలిసిన కోచ్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరిని సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంశాప్ డైరెక్టర్ జగదీశ్వరి మీడియాతో మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న యువతకు మంచి శిక్షణ అందించి క్రీడారంగం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. యువత క్రీడల వైపు ఆసక్తిని పెంచుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి, మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు గుర్తింపు పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. తమపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) డైరెక్టర్గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు శాప్ చైర్మన్ రవి నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు రక్తదాతలు కావాలి

**కృత్రిమంగా పొందలేనిది రక్తం.. సకాలంలో రక్తము అందుబాటులో లేక ఏ ఒక్కరి ప్రాణము పోకూడదు**

**అత్యధిక సార్లు రక్తదాతలు స్ఫూర్తిదాయకం... జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి**



భీమవరం, వజ్రభారతి, జూన్ 13, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : ఈనెల 14 వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్టా సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా యూనిట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ , జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, రక్తం దానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో మరొకరికి ప్రాణం పోసినట్లేనని తద్వారా ఒక కుటుంబం ఆనందంగా జీవించగలుగుతారన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రమాదం జరిగిన మొదటి గంటలో రక్తం అందజేస్తే విలువైన ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు వస్తే ప్రాణాన్ని కాపాడడమే కాక, సమాజ సేవ చేసిన వారు అవుతారన్నారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. రక్తదాన విలువలు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సకాలంలో రోగులకు రక్తం అందక ఒక్క ప్రాణం పోకూడదన్నారు. ఇటీవల భీమవరంలో ప్రారంభించుకున్న బ్లడ్ బ్యాంక్ ద్వారా అవసరమైన రోగులకు సకాలంలో రక్తం అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 19 వేల యూనిట్లు రక్తం అవసరం కాగా 15 వేల యూనిట్లు సేకరణ జరుగుతుందని మిగిలిన 4 వేల యూనిట్ల సేకరణకు దాతలు ముందుకు రావాలన్నారు. వివిధ శాఖల అధికారులు రక్తం దానం చేయడంతో పాటు వారి సిబ్బందిని మరియు ప్రజలను రక్తదానంపై ప్రోత్సహించడం పట్ల కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా అత్యధిక సార్లు రక్త దానం చేసిన దాతలను, రక్త దానానికి ప్రోత్సహించిన వారికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మేమెంటోలను అందజేశారు. అనంతరం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా సంవత్సరానికి మూడుసార్లు దానం చేస్తానని హాజరైన సభ్యులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం.ఎస్.వి శివరామ భద్రరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాబాయి, డిప్యూటీ డిఎంహెచ్ఓ బి.భాను నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డీఈవో ఇ.నారాయణ, ఆర్డీవో ఉమామహేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.లక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, ఏసుబాబు, వబిలిశెట్టి శెట్టి కనకరాజు, పదుల సంఖ్యలో రక్త దానం చేసిన దాతలు, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు, చర్చ్ ఆఫ్ గాడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువులు గా నిస్వార్ధ సేవలు అందిస్తున్న ధూళిపాళ్ల శైలజ అభినందనీయులు...

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా (వజ్రభారతి)జూన్ 13: బాపట్ల పట్టణం భీమవారి పాలెం లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆవరణలో సమగ్ర యోగా శిక్షణా కేంద్రం వారు పన్నెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని పదమూడవ సంవత్సరం లోకి దిగ్విజయంగా అడుగుపెడుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, యోగా నిర్వహించి ...సమగ్ర యోగా శిక్షణా బృందానికి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, బాపట్ల జిల్లా లోనే ప్రసిద్ధ యోగ గురువు గా పేరు గాంచిన ధూళిపాళ్ల శైలజ సమగ్ర యోగా శిక్షణా పేరుతో నిర్విరామంగా బాపట్ల మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు యోగా శిక్షణను నిస్వార్ధంగా అందిస్తూ 12 వసంతాలు పూర్తి చేసుకోవటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. 13 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సమగ్ర యోగా శిక్షణా కేంద్రం ముఖ్య గురువులు ధూళిపాళ్ల శైలజ తో పాటు సిబ్బందికి మరియు యోగా అభ్యసిస్తున్న ప్రజలకు మరియు విద్యార్థులకు శుభా కాంక్షలు తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర శిక్షణా కార్యక్రమాల్లోనూ మరియు ర్యాలీలలోనూ చురుగ్గా పాల్గొంటూ ఎంతో మంది మహిళలకు మరియు ప్రజలకు ఆదర్శంగా నిలబడిన యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ తో పాటు ముత్తాయపాలెం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రత్యేకమైన అభినందనలు తెలియ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు లను సమగ్ర యోగా శిక్షణా కేంద్రం తరపున. శైలజ మరియు ముత్తాయపాలెం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లు దుశ్శాలువాల తో సన్మానించారు. యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ మాట్లాడుతూ దేశ సేవ చేసి వచ్చిన మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తో పాటు మాజీ సైనికులను సన్మానించి గౌరవించుకోవటం సంతోషదాయకం అని తెలియ జేశారు. ప్రముఖ సమాజ సంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రి భాయ్ పూలేనీ ఆదర్శంగా తీసుకొని యోగా శిక్షణ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రముఖ యోగ గురువులు శ్రీమతి ధూళిపాళ్ల శైలజ కు జ్యోతిరావు పూలే మరియు సావిత్రి భాయ్ పూలేల జీవితగాధ పుస్తకాలను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మరియు ముత్తయపాలెం ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లు అందించారు.



## అభాగ్యులకు అండగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం

**శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఘనంగా 5వ వార్షికోత్సవ వేడుకలు**

అమడగూరు,వజ్ర భారతి జూన్ 13:-అమడగూరు మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న,శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం స్థాపించి నేటితో 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గురువారం శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు వృద్ధులు,పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా 5వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు,దాతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వృద్ధుల సమక్షంలో చిరునవ్వులతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ,శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం గత 5 సంవత్సరాల నుంచి అందరి సహకారంతో, దిగ్విజయంగా కొనసాగుతుందని, వృద్ధాశ్రమం స్థాపించి 5 వసంతాలు పూర్తి చేసుకుని,వృద్ధులకు ఎప్పటికప్పుడు ఏలోటు లేకుండా తన సొంత కుటుంబం లాగా భావించి,సేవలు అందించిన ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి శుభాభివందనాలు అని తెలియజేశారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ, వృద్ధాశ్రమానికి ఎప్పటికప్పుడు ప్రోత్సాహం,సహాయం అందించి ముందుకు నడిపించిన ప్రతి ఒక్క దాతలకు,ప్రముఖులకు,మండల పాత్రికేయులకు, కుటుంబ సభ్యులకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం తరపున కృతజ్ఞతలు తెలియచేశారు.

## అస్వస్థతకు గురైన శేఖర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్

**కలిదిండి, వజ్ర భారతి (ప్రతినిధి) జూన్ 13:** ఏలూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) శుక్రవారం మధ్యాహ్నం కలిదిండి మండలం, మూలలంక గ్రామంలో ఏలూరు జిల్లా యాక్టివ్ సెక్రటరీ, మూలలంక గ్రామ సర్పంచ్ మహదేవ విజయ బాబు కుమారుడు శేఖర్ ఇటీవల అస్వస్థతకు గురికావడంతో వారి స్వగృహమునకు వెళ్లి వారిని పరామర్శించారు. వీరితో నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు పాము రవికుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు మండా నవీన్, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము, కైకలూరు మండల కో ఆప్షన్ సభ్యులు సోమాల శ్యాంసుందర్, సిరిపురపు సత్యనారాయణ, వరాహపట్నం గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులు, సమయం రామాంజనేయులు(అంజి), ఈదా మురళి, బుర్ల కిరణ్, నీలం నాగరాజు, ఫిర్దోజ్ ఖాన్, పెమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.





## అధికారుల సమష్టి కృషితోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుంది

### సభకు హాజరుకాని అన్ని శాఖల అధికారులకి మెమోలు జారీ చెయ్యాలి ఎంపిపి రామిశెట్టి

**ముదినేపల్లి, వజ్ర భారతి ప్రతినిధి జూన్ 13:** ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు(ఎంపిపి) రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అన్ని శాఖల అధికారులకు మెమోలు జారీ చేయాలని ఎంపిడిఒ రామకృష్ణను ఆదేశించారు, అలాగే ముదినేపల్లి మండలం లోని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకి ప్రోటోకాల్ పాటించటం లేదని, గ్రామ సర్పంచులకి ఎంపీటీసీ సభ్యులకి కనీస సమాచారం అందించట్లేదని అన్నారు. అలాగే ఇటీవల జరిగిన పార్లమెంట్ సభ్యులు ముదినేపల్లి మండలానికి పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక ఎంపీపీకు గాని, జెడ్పిటిసి సభ్యురాలికి కానీ స్థానిక సర్పంచులకి, ఎంపీటీసీ సభ్యులకి అన్ని గ్రామాల ప్రజలకు గానీ కనీసం సమాచారం లేదని ఎంపీటీసీ సభ్యులు వాపోయారు. అలాగే మండలంలోని 5 అప్పర్ ప్రైమరీ పాఠశాలాలు రద్దు చేసిన విషయాన్ని కనీసము సమాచారం కూడా లేదు అని మండల ఎంఈవో ను ప్రశ్నించారు. అలాగే మండలంలోని పంచాయతీ కార్యదర్శులను ఎవరెవరు ఏ పంచాయితీ కి ఇంచార్జ్ గా వేస్తున్నారో సమాచారం జడ్పిటిసి కు గాని ఎంపీపీకు గాని కనీస సమాచారం ఇవ్వట్లేదని అన్నారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు రాకపోవడంతో సర్పంచులు, ఎంపీటీసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించే సమావేశానికి అధికారులు రాకపోవడం కారణంగా. సభ్యులు అడిగిన ప్రశ్నలకి సమాధానం లేకపోవడం కారణంగా సమావేశాన్ని బాయ్ కాట్ చేశారు.

## హిందూపురం సిడిపిఓ గా వరలక్ష్మి భాద్యతలు



**హిందూపురం,వజ్ర భారతి జూన్ 13:- శ్రీ సత్యసాయి జిల్లా :** హిందూపురం ప్రాజెక్టు సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిగా, ఎస్.వరలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇప్పటి వరకు సిడిపిఓ గా పని చేస్తున్న శాంతి నుండి ఆమె భాధ్యతల స్వీకరించారు.వరలక్ష్మి గతంలో హిందూపురం డివిజన్ లో ఐసిడిఎస్ ఏ సి డి పి ఓగా పని చేసి,బదిలీపై ధర్మవరం సిడిపివోగా వెళ్లారు.అక్కడి నుండి ఓడిసి సిడిపిఓ పనిచేశారు.అలాగే జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీగా అదనపు భాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఓడి చెరువు నుండి హిందూపురానికి బదిలీపై వచ్చి సిడిపిఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాఖ పరిధిలో అమలు చేస్తున్న వాటిని అర్హత కలిగిన వారందరికీ,లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు,శక్తివంచన లేకుండా అందరి సహకారంతో పని చేస్తానని ఆమె తెలిపారు.

## నిభంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను సీజ్ చేయాలి



కదిరి,వజ్ర భారతి జూన్ 13:- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీ కి అనుమతులు లేకుండా,ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలని, విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం ఎంఈఓ చెన్న కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెక్నో,సిబ్యాచ్,ఐకాన్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ 10,000 నుంచి 22000 వరకు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తూ, తల్లిదండ్రులు మోసం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్న కృష్ణకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకొని పక్షంలో,ఆందోళన కార్యక్రమాలు చేపడాతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్ జాన్, మహేష్ నాయక్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు

- పోలవరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె సజినీ..
- "క్యాంపియన్ కార్యక్రమం"ద్వారా
- ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన ..
- మెరుగైన విద్య, అన్ని వసతులు సదుపాయం..

**పోలవరం జులై 13 ( వజ్రభారతి):** పోలవరం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు జూన్ 30వ తేదీతో ముగియనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.సజినీ తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ,ప్రవేశాలు మే 19న ప్రారంభమయ్యాయని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూన్ 30వ తేదీతో గడువు ముగుస్తుందని వివరించారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ వంటి నాలుగు ప్రధాన గ్రూపులు, తెలుగు మరియు ఇంగ్లీష్ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా సైన్స్ గ్రూపులైన ఎంపీసీ, బైపీసీలకు అవసరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, బయాలజీ ల్యాబ్ పరికరాలు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడుతాయని, మధ్యాహ్న భోజనంతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ కూడా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. గతేడాది 10 మంది మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ద్వారా రూ.10,000 స్కాలర్‌షిప్ లభించిందన్నారు.గత విద్యా సంవత్సరం ఫలితాల్లో కళాశాల మొత్తం ఉత్తీర్ణత శాతం 76 శాతం కాగా, మొదటి సంవత్సరంలో 84.2 శాతం, రెండవ సంవత్సరంలో 55.5 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.ప్రభుత్వ కళాశాలల ప్రాధాన్యతను తెలియజేయడానికి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కలిగించే "క్యాంపియన్ కార్యక్రమం"ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత వసతులపై అభిప్రాయం కలిగించిన పలువురు విద్యావేత్తలు,స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు. చివరగా, పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు తక్షణమే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు తమ ఎంపికను ఖరారు చేయాలని ప్రిన్సిపాల్ సజినీ పిలుపునిచ్చారు.



# లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు: పితాని సత్యనారాయణ





పెనుమంట్ర , వజ్రభారతి, జూన్ 13, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : గ్రామాల్లో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని మాజీ మంత్రి , ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మార్టేరు పెద్ద వీధి, నాయి బ్రాహ్మణుల వీధిలో రూ. ఆరు లక్షల రూపాయలతో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలా నిత్యవసర వస్తువు అయిన విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలక్ట్రికల్ పోల్స్ పీటర్లు కండక్టర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.

**నూతన విద్యా విధానంతో సమూల మార్పులు**

ప్రభుత్వ పాఠశాలలో బలవటం చేసేందుకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నూతన విద్యా విధానానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చి, నూతన విద్యా విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి దొడ్డి బియ్యాన్ని పాలిష్ పట్టి పంపిణీ చేసేవారని ఈ ఏడాది నుండి సూపర్ ఫైన్ సన్న రకాలను సరఫరా చేస్తూ నాణ్యమైన బియ్యంతో పిల్లలందరూ ఆరోగ్యంవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు అంతేకాకుండా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు షూ బెల్ట్ విద్యా సామాగ్రిని అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో ఒకే యూనిక్ నెంబర్ తో ఐడెంటి కార్డు ఇచ్చేలా అపార్ కార్డులను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈజీ నాగేశ్వరరావు, తేతలి రాజారెడ్డి, కర్రీ అచ్యుత్ రామిరెడ్డి, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న తాళ్లపూడి హై స్కూల్ విద్యార్థులు

**తాళ్లపూడి, వజ్ర భారతి జూన్ 13:** జాతీయ ప్రతిభ పురస్కార ఉపకార వేతనాల కు తాళ్ళపూడి శ్రీ పరస పద్మ రాజారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పెంటా మహిమ రాజు, వంగూరి మురళీకృష్ణ, సిర్రా రాచెల్, శాంతి లకు నాలుగు సంవత్సరాలు ? 12000/-చొప్పున 48000 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయని ప్రధానోపాధ్యాయిని సి.హెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థుల ను ఎంపిక చేయడంకోసం అర్హత పరీక్ష లనునిర్వహిస్తున్నదని ఆమె అన్నారు. విద్యార్థుల కు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులందరి కి అభినందనలు తెలిపారు.

## రైతులందరూ ఈ కేవైసీ పూర్తి చేయాలి

**వ్యవసాయ శాఖ అధికారి ఈశ్వరరావు.**

**రౌతులపూడి, వజ్రభారతి ప్రతినిధి సలీమ్, జూన్ 13 :** మండలంలో ఉన్న అన్ని గ్రామాల రైతులు మీ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు అర్హత పొందాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈనెల 20 లోపు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు.



## భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులుగా సైతిన నాగేశ్వరరావు నియామకం



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) జూన్, 13: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట భారతీయ కాపు సేవా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత అధ్యక్షులుగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతిన నాగేశ్వరరావును భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) శుక్రవారం నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి, కాపుల ఐక్యత కొరకు భారతీయ కాపు సేవా సమితి అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ కాపు సేవా సమితిలోని అనుబంధ కమిటీల నియామకాలు చేపడుతున్నట్లు తెలియజేసారు.అనంతరం భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ముందుగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రానున్న రోజుల్లో భారతీయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామని ఇప్పటికే 6000 మంది సభ్యులు ఉన్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు తెలియజేసారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోండి

**పటాన్ చెరు మండల విద్యాశాఖాధికారి కి మెమోరండం**

**నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



**సంగారెడ్డి జిల్లా వజ్ర భారతి న్యూస్ జూన్ 13 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: (పర్వుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండల పరిధిలో అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే 2009 విద్యాహక్కు చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని అడ్మిషన్ డొనేషన్ ఫీజు పేరుతో తల్లిదండ్రులపై అధిక భారాన్ని మోపుతున్నారని యూనిఫాం మరియు పుస్తకాలు అధికరేట్లకు అమ్ముతు నిభంధనలకు తూట్లు పొడుస్తున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది పై విషయాలన్ని ఎం.ఈ.ఓ. దృష్టికి తీసుకెళ్ళిన మెట్టుశ్రీధర్ వాటి పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలని మెట్టుశ్రీధర్ కోరడం జరిగింది.

## తల్లికి వందనం లో కోతలు..ఎంపీపీ జొన్నకూటి

**జగన్ ప్రభుత్వం మైంటైనెస్ ఖర్చుకు 1000 తీస్తే గగ్గోలు, కూటమి ప్రభుత్వంలో అది 2000**

**తాళ్లపూడి, వజ్ర భారతి, జూన్ 13:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇంట్లో చదుకునే ప్రతి ఒక్కరికి 15 వేలు చొప్పున తల్లి కి వందనం ఇస్తానని చెప్పి, ఒక సంవత్సరం ఆలస్యంగా ప్రారంభించినా కూడా కోతలతో అమలుచేస్తున్నారని, జగనన్న పాలనలో ప్రతి ఒక్క విద్యార్థికి అమ్మ ఒడి ని అందిస్తూ మైంటైనెస్ కి 1000 కేటాయిస్తే అప్పట్లో టీడీపీ శ్రేణులు విమర్శించారని ఇప్పుడు 2000 రూపాయలు దేనికని తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజు ఎద్దేవా చేశారు. పిల్లలకు ఇచ్చే డబ్బు వద్ద కూడా ముఖ్యమంత్రి హామీ నెరవేర్చుకోవటం లేదన్నారు.

## మండల తహశీల్దార్ గా లక్ష్మీ లావణ్య బాధ్యతలు స్వీకారం.



**తాళ్లపూడి, వజ్ర భారతి, జూన్ 13:** తాళ్లపూడి మండలం తహశీల్దార్ గా ఎన్. లక్ష్మీ లావణ్య శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈమె రాజనగరం మండలం నుంచి బదిలీ పై తాళ్లపూడి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ డి.టి.గా ఉన్న మోహన భారతి ఇన్చార్జి గా వ్యవహరించారు. కొత్త తహసీల్దార్ లక్ష్మీ లావణ్య మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ, ప్రజల అర్జీలను ఎప్పటి కప్పుడు సిబ్బంది సహకారం తో పరిష్కరిస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన ఆమె కు డి.టి. భారతి, ఆర్ ఐ రామకృష్ణ, వి.ఆర్.ఓ లు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**గాండ్లపెంట,వజ్ర భారతి జూన్ 13:-** మండల కేంద్రంలోని టైప్ ఫోర్ కస్తూరిబా గురుకుల పాఠశాల నందు,ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి,టైప్ ఫోర్ బాలికల వసతి గృహం నందు ఈనెల 30 తేదీ లోపు,బాలికలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. 9,10,11,12 తరగతుల బాలికలు మాత్రమే ఇందులో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ముఖ్యంగా డ్రాప్ అవుట్స్, వికలత్వం కలిగిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కావున ఈనెల 30వ తేదీ లోపు ఉన్నత పాఠశాలలో చదివే బాలికలు, ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రధానోపాధ్యాయుడు వివరించారు.

## అహ్మదాబాద్ లో జరిగిన ఘోరమైన విమాన ప్రమాదంపై దిగ్భాంతి వ్యక్తం చేసిన కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

**ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భాజపా నాయకులు మాజీ సీఎం విజయ్ రూపాని అంజలి ఘటించారు.**



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) జూన్, 13: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం పక్కనే ఉన్న మెడికల్ విద్యార్థుల హాస్టల్ పై కూలిపోయింది అని ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. మొత్తం 290 మంది ఈ దుర్ఘటనలో మరణించారు. భారతదేశంలోనే అతిపెద్ద విమాన ప్రమాదంగా అభివర్ణించిన కొండబాబు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సీఎం విజయ్ రూపానికి ఎంతో భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థులకు అంజలి ఘటించారు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డా.గడ్డం వివేక్ వెంకటస్వామి

ఘనంగా సన్మానించిన తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి బొమ్మల మైసయ్య

రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు డా. పిల్లుట్ల స్వామి

రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు





**హైదరాబాద్ వజ్ర భారతి న్యూస్ జూన్ 13 తెలంగాణ రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్:** హైదరాబాద్ సోమాజిగూడ లో చెన్నూరు శాసనసభ్యులు డా.గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో వివేక్ వెంకటస్వామికి మైనింగ్ కార్మిక శాఖ మంత్రివర్యులు గా, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డా.గడ్డం వివేక్ వెంకటస్వామి నీ తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాల విట్టల్, రాష్ట్ర కార్యవర్గం ద్వారా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పూలగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీనవర్గాల దళిత బహుజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు కర్షకులకు రైతు కూలీలకు రైతులకు పేద ప్రజలకు ప్రభుత్వపరమైనటువంటి సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీని చేయించాలని, రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే, స్వర్గీయులు కాక గడ్డం వెంకటస్వామి, ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహాలను ఏర్పాటు చేసి వారి పోరాటాలు వారి కృషి ఫలితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలలో ప్రచురణ చేయాలని తద్వారా వారి కీర్తి ప్రతిష్టలు సమాజానికి పరిచయం చేయడం కోసం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కులాల యువతి యువకుల పై జరుగుతున్న అగైత్యాలను అక్రమాలను అంతమొందించడానికి చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని, దళితులకు రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ ప్రభుత్వ పాఠశాలను సక్రమంగా కొనసాగించే విధంగా ప్రభుత్వపరమైన నిధులను కేటాయిస్తూ బడుగు బలహీనవర్గాల పిల్లలకు విద్యను అందిస్తూ వారి ఆర్థిక సామాజిక పరీక్షలు మెరుగుపడే విధంగా అత్యున్నత సాయికి ఎదగడం కోసం ప్రత్యేక ప్రణాళిక సంసిద్ధం చేసి అమలు చేయాలని ఈ సందర్భంగా మాలల ఆకుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, రాష్ట్ర మంత్రి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న గడ్డం వివేక్ వెంకట స్వామికి విన్నవిస్తూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్యతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పిల్లుట్ల స్వామి, కాసాల విట్టల్, రాష్ట్ర సలహాదారులు దాసరి రంగస్వామి, మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, చిన్న శంకరంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు బందెల సాయిలు, మాలల హక్కుల సాధన సమితి నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు నీరుడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాడియా నరేష్ గ్రూప్ సభ్యులు రాజు మాణిక్యం అనిల్ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## కాత్రావులపల్లి గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యుత్వ కిట్లు పంపిణీలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) జూన్, 13:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాత్రావులపల్లి గ్రామంలో స్థానిక ఉమర్ అలీషా మందిరంలో కాత్రావులపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన క్రియశీలక సభ్యులకు సభ్యత్వం కిట్లను పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యి క్రియశీలక సభ్యులకు కిట్లను అందించారు. ఈ సందర్బంగా గ్రామం నుండి 610 సభ్యత్వాలు చేసిన జనసేన కార్యకర్తలను తుమ్మలపల్లి రమేష్ అభిందించారు. అనంతరం కాత్రావులపల్లి గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్సు ఇవ్వడం అనేది దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయలేదు అని, పవన్ కళ్యాణ్ తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు ఈ చక్కటి ఇన్సూరెన్సు కార్యక్రమం చేస్తున్నారు అని, ఈ సందర్బంగా జనసైనికుల తరుపున పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో కాత్రావులపల్లి అధ్యక్షులు సుంకర శ్రీనివాస్,గవర సుధాకర్, దాడి మణికంఠ,తోటా సంతోష్, నార్లా దినేష్, గోలాగాని లోవా రాజు, తోటా వెంకన్న, సుంకర తారక్,మునస దుర్గారావు, అడాపా మహేష్,మాదారపు వీరబాబు, మెడిబోయిన గంగాధర్, గోన శివ, కురుమల్ల నాగేశ్వరావు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ కి ఘన సన్మానం......

### బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఈసవేని మనోజ్ యాదవ్



నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ జూన్13/ స్టాఫ్ రిపోర్టర్ కే.బాబు( కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన టీపీసీసీ కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎంబడి రాజేశ్వర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.ఈసవేని మనోజ్ యాదవ్ , బీసీ నాయకులు పిండి శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం శాలువా పూల మొక్క లతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎంబడి రాజేశ్వర్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ,నారాయణరావు పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఎంబడి రాజేశ్వర్, నిరాడంబరుడని అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం కలవారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్చూరులో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం అధికారిక ప్రారంభం

## హాజరుకానున్న మంత్రులు అచ్చెన్న, గొట్టిపాటి, అనగాని, డోలా, ఎమ్మెల్యే ఏలూరి

## పటిష్ట ఏర్పాట్లు చేస్తున్న, వ్యవసాయ,మార్కెటింగ్ శాఖలు

**బాపట్ల జిల్లా ( వజ్రభారతి)జూన్ 13:** పర్చూరు మార్కెట్ యార్డులో ఈనెల 17న ఉదయం 10 గంటలకు నల్లబర్లీ పొగాకు కొనుగోలును అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్, సోషల్ వెల్ఫేర్, వికలాంగుల శాఖ మాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పొగాకు కొనుగోలు ప్రారంభించి,కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఇందుకోసం మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది. పొగాకు కంపెనీలు నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపద్యంలో ఈ నెల 7న శుభముహూర్తాన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. 17వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్ఫెడ్ యుద్ధప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేసింది.



**మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ..**

పొగాకు కొనుగోలు సంబంధించి విధివిధానాలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సెక్రటేరియట్ లో సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు కీలక ఆదేశాలు ఇచ్చారు. తొలిసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఎక్కడ లోపాలు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు ప్రధానంగా గోడౌన్ సామర్థ్యం, నిల్వ ప్రక్రియ, హమాలీల నియామకం, ఏజెన్సీలు, ఆన్లైన్ టోకెన్ విధానం, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# బదిలీ పై వెళ్లిన ఎస్ టి ఓ జహీరుద్దీన్ కు ఘన వీడ్కోలు

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) జూన్, 13:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట స్థానిక ట్రెజరీ ఆఫీసు నందు సీనియర్ అసిస్టెంట్ వి. గణపతి అధ్యక్షతన జరిగిన సభలో బదిలీపై వెళ్లిన ట్రెజరీ అధికారి ఎం.డి జహీరుద్దీన్ ను పెన్షనర్ల సంఘం , ఉపాధ్యాయ , ఎన్జీవో సంఘాలు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఫెన్షనర్ల సంఘం అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్. టి .ఓ చాలా చక్కగా పని చేశారని ముఖ్యంగా టీచర్స్ కు పెన్షనర్స్ కు ఎన్జీవోలకు చక్కటి సేవలు అందించారని వారి సేవలు మరువలేమని వారు బదిలీపై వెళ్లిన లోటు తీర్చలేనిదని, అందరి మన్ననలు పొంది వెళ్లడం ఎవరికో గాని సాధ్యం కాదని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి యం. మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి సమస్య అయినా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా చక్కగా చేసి పెట్టే వారని కొనియాడారు. మరియు డి.అమృత రావు మాట్లాడుతూ జగ్గంపేట సబ్ ట్రెజరీకే మంచి పేరు తెచ్చారని ఇటువంటి ఆఫీసర్ బహు అరుదని తెలిపారు. తదుపరి హెచ్. వి. ఆర్. జోషి , మారిశెట్టి వీరభద్రరావు , బొగ్గవరపు కామరాజ్ కుమార్, అగ్రికల్చర్ ఎ.డి గంగాధర్ కుమార్, చంద్రమౌళి వెంకట శాస్త్రి తదితరులు ఎస్ టి ఓ సేవలను కొనియాడారు. అనంతరం ఎస్టీఓ జహీరుద్దీన్ మాట్లాడుతూ నేను జగ్గంపేటలో మీ అందరి సహకారంతో ఐదు సంవత్సరాల 11 నెలలు చక్కగా పనిచేయడం జరిగిందని దానికి మీ పూర్తి సహాయ సహకారాలు



కారణమని అందుచేతనే ఇంతకాలం ఎటువంటి రిమార్కు లేకుండా పనిచేసి బదిలీపై వెళ్లడం జరుగుతున్నదని మీరు చూపించిన ఈ ఆదరాభిమానాలకు కృతజ్ఞుడనని తెలిపారు. నా సొంత గూటికి వెల్లడం ఆనందంగా ఉందని , నా స్థానంలో వచ్చిన ఎస్. టి. ఓ . నజీరా బేగంకు కూడా నాకు అందించినటువంటి సహాయ సహకారాలు మీరంతా అందించాలని కోరారు. అనంతరం ఆఫీస్ నుంచే బదిలీపై వెళ్లిన జూనియర్ అసిస్టెంట్ బి రాజారావును, డేటా ఎంట్రీ ఆపరేటర్ పి. ప్రసాద్ ను కూడా ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా జాయిన్ అయిన నజీర బేగం మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు. జూనియర్ అసిస్టెంటుగ అనురాధ , డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఏ. ఆదినారాయణలు వచ్చారని తెలిపారు. తన పరిధి లోగల ఏ సమస్య అయిన నా నోటీసుకి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ జగ్గంపేటలో మాకు ఎంతో ప్రేమతో చేసిన ఈ సన్మానాలను మేము ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సి హెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో డి.వి.డి ప్రసాద్ , గోన చక్ర రావు జి. రామలింగేశ్వర రావు, సి. హెచ్. సూర్యప్రకాశరావు, బోడా సోమరాజు , కే కృష్ణబాబు, కె .చక్రధర రావు తదితరులు పాల్గొన్నారు.

## వారంరోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ రావచ్చు: మంత్రి సీతక్క.....

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి**



**నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ జూన్ 13/ స్టాఫ్ రిపోర్టర్ కే. బాబు :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తన స్వంత నియోజకవర్గం ములుగు జిల్లా కొత్తగూడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "వారంరోజుల్లో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే తగిన ప్రణాళికతో గ్రామస్థాయిలో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు గెరుడ స్థాయిలో పార్టీ బలోపేతం కావాలన్న ఉద్దేశంతో, ఆమె స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ప్రజలకు నమ్మకమైన పాలన అందించేందుకు అన్ని స్థాయిల నాయకులు నడుంకట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్థుల నుంచి అభిప్రాయాలను వినే కార్యక్రమం కూడా చేపట్టిన మంత్రి, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలా అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకటి కాదు.. 39 మంది రైతులను ముంచిన మోసగాడు... చివరికి రిమాండ్.....!!!

- ఏ ఎస్ పి అవినాష్ కుమార్.......
- 54 లక్షల మోసం చేసిన సీఈవో అరెస్ట్
- రైతుల ఫిర్యాదుతో కేసు నమోదు
- రూ. 9 లక్షల రికవరీ, రిమాండ్ కు తరలింపు



నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ జూన్ 13/ స్టాఫ్ రిపోర్టర్ కే.బాబు : బైంసా పట్టణంలో రైతులకు మోసం చేసి పంట డబ్బులు ఇవ్వకుండా పారిపోయిన సీఈవో శ్రీనివాస్ ను పట్టుకున్న ఏ, ఎస్, పి,అవినాష్ కుమార్ వెల్లడించారు శుక్రవారం బైంసా పట్టణంలో ఏ ఎస్ పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏ ఎస్ పి అవినాష్ కుమార్ వివరాలు వెల్లడించారు కుబీర్ మండలలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులతో ఉడయించి మోసం చేసిన మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవో శ్రీనివాస్ ను ఎట్టకేలకు అరెస్టు చేశామన్నారు దాదాపు 39 మంది రైతులకు చెందిన రూ. 54 లక్షల మేర ఇవ్వకుండా పరారూ కాగా కుబీర్ లోకేశ్వరం మండలాల పోలీస్ స్టేషన్ లో రైతుల ఫిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేశారు మూడు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి,శ్రీనివాసు ను పా రెడ్డి బి గ్రామం వద్ద పట్టుకొని దాదాపు తొమ్మిది లక్షల రికవరీ చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు ఎందుకు సహకరించిన వారు...! అమౌంట్ ని ఎక్కడెక్కడ వాడరో..! పూర్తి సమాచారం తదుపరి ఇన్వెస్ట్ గేషన్లో తెలుస్తుందని తెలిపారు.



## కారు ప్రమాదం ఘటనలో ప్రయాణికులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**వజ్రభారతి, దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో. జూన్ 13:** ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండలం హర్కాపూర్ సమీపంలో కారు అదుపు తప్పి గేదెను ఢీకొంది. అటుగా వెళ్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తన వాహనాన్ని ఆపి కారులో ప్రయాణిస్తున్న వారిని పరామర్శించి,ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో గేదె అక్కడికక్కడే మృతి చెందాగా, కారులో ప్రయాణిస్తున్నవారికి ఎలాంటి ప్రమాదం కాలేదు. వర్షాకాలం నేపత్యంలో వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు నిదానంగా వెళ్తూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుగుణక్క సూచించారు.

## ఆర్జీయూకేటీలో విద్యార్థుల కోసం ప్రేరణాత్మక ఉపన్యాసం



**బాసర వజ్ర భారతి న్యూస్:(13జూన్ 2025):** అకడమిక్ పరంగా ఉత్తమమైన విజయాలు అందుకునేందుకు విద్యార్థులను ఉద్దేశించి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించేందుకు విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రేరణాత్మక ఉపన్యాసాన్ని ఆర్జీయూకేటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. శ్రమ, ఆత్మవిశ్వాసం సమయ నిర్వహణ వంటి విలువలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిజ జీవిత విజయ గాథలను ఉదాహరణగా చెప్పి విద్యార్థులకు విశ్వవిద్యాలయం అందజేస్తున్న క్లాసులు, మెంటరింగ్ ప్రోగ్రాములు వంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విద్య, విద్యార్థుల అభివృద్ధిలో నిమగ్నమైన అధ్యాపకుల పర్యవేక్షణలో నిర్వహించారు. విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన విద్యా సహాయం అందిస్తున్న అధ్యాపకుల కృషిని ఉపకులపతి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలింగ్ విభాగం సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓయాస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, అసోసియేట్ డీన్లు డాక్టర్ మహేష్, డాక్టర్ విటల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి నూతన లేఖ

**ప్రసంగాల్లోనూ, లేఖలలో భాష వ్యాకరణ శైలి అవసరం: వీసీ ప్రొ. గోవర్ధన్**



బాసర వజ్ర భారతి న్యూస్ (13 జూన్ 2025) ఆర్జీయూకేటీ విద్యార్థుల లిఖిత కమ్యూనికేషన్ సామర్థ్యాలను పెంపొందించేందుకు కీలకమైన అడుగు వేసింది. ఆ దిశగా ఇంగ్లీష్ విభాగం, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మార్గదర్శకత్వంలో, విద్యార్థులు, అధికారులకు వివిధ సందర్భాల్లో సరైన భాషతో, వ్యాకరణ, శైలీ, ఫార్మాట్ లోపం లేకుండా లేఖలు రాయడానికి ఉపయోగపడే లేఖ నమూనాలను రూపొందించింది. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రసంగాల్లో పదాలు, వాక్యాల నిర్మాణంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎంతగానో అవసరమని తెలిపారు. ఈ అభ్యాసం ద్వారా విద్యార్థులు విద్యా రంగానికే కాకుండా, నైపుణ్యాధారిత ఉద్యోగ రంగాల్లో కూడా సులభంగా మెరుగైన అవకాశాలు పొందగలుగుతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, వారికి అవసరమైన విద్యా, భవిష్యత్తు నైపుణ్యాలను అందించడంలో ముందుంటుందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ లేఖలు విద్యార్థుల చక్కటి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా, ప్రొఫెషనల్ రాత పద్ధతులపై అవగాహన పెంపొందించేందుకు ఉపయోగపడతాయి. ఈ నమూనాలు స్టూడెంట్ హబ్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాటి ఆధారంగా తీసుకొని విద్యార్థులు, అధికారులకు వివిధ అవసరాల కోసం సరైన రూపంలో, నిష్పాక్షికంగా లేఖలు తయారు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ లేఖ నమూనాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో %ూాణ% ప్రొఫెసర్ మురళీధర్శన్ , అసోసియేట్ డీన్ డాక్టర్ విట్టల్ , ఇంగ్లీష్ విభాగాధిపతి శ్రీ అప్పింగర్ విజయ్ కుమార్ , ఇంగ్లీష్ విభాగ అధ్యాపకులు, ఇతర విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం..

**మున్సిపల్ కమిషనర్ కు వినతి.**

**బుక్స్ లు, బ్యాగులు , యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి.**

**పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్.**




**వజ్ర భారతి, చేవెళ్ల : జూన్ 13 2025 :** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ , లేకుండా సేట్టర్లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ,ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తెలియజేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.



## ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలి

**నవతెలంగాణ విద్యార్థి పరిషత్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్**

నిర్మల్ జిల్లా:-లోని తెలంగాణలో పాఠశాలలు పున:ప్రాంరభమయిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ఈ మేరకు ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను షేర్ చేయాలని ఆర్టీఓ అధికారులని కోరారు. ప్రైవేట్ బస్సులలో ఇన్సూరెన్స్ అండ్ ఫిట్నెస్ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, సానిటైజర్, డ్రైవర్ హెల్త్ సర్టిఫికెట్,అగ్ని ప్రమాద జాగ్రత్తలు ఉండాలని అన్నారు లేనిచో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడిపిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ విద్యార్థ సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ అన్నారు ఈ సందర్భంగ ఆయన ఆర్టీఓ జూనియర్ అసిస్టెంట్ హైమద్ కి వినతి పత్రం అందజేసిన పిదప విలేకరులతో మాట్లాడుతూ రవాణశాఖ నిబంధన ప్రకారం బస్సులను వ్యాన్లకు అనేక ప్రైవేట్ విద్య సంస్థల బస్సులకు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కానీ జిల్లాలో అనేక ప్రైవేటు విద్యా సంస్థల బస్సులకు వ్యాన్లకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లేదని అన్నారు, పాఠశాలకు, కళాశాలకు నడిపించే బస్సులకు ఉన్నప్పటికీ వాటిని అనుసానంధించడంలో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహావరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రమతంటా పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యాని,తమ వాహనాలపై దృష్టిని సారించి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచాలని పేర్కొన్నారు. వాహనాలు సక్రమంగా లేనియెడల వాటిని సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కార్యదర్శి నిర్మల్ జిల్లా ఇన్చార్జి వేముల శ్రీనివాస్ నిర్మల పట్టణ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

## టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ కి ఘన సన్మానం......

**బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఈసవేని మనోజ్ యాదవ్**



**నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ జూన్13/ స్టాఫ్ రిపోర్టర్ కే.బాబు :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన టీపీసీసీ కార్యవర్గంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎంబడి రాజేశ్వర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. ఈసవేని మనోజ్ యాదవ్ , బీసీ నాయకులు పిండి శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం శాలువా పూల మొక్క లతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబడి రాజేశ్వర్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారని ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ,నారాయణరావు పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఎంబడి రాజేశ్వర్, నిరాడంబరుడని అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం కలవారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!



ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే కాస్తా భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అపేడేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.



# పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్



# కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీసీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

inted, Published, Edited & Owned by **PAMMI YEDUKONDALU**, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at **SRI SATYA OFFSET PRINTERS**, Venkatrama Theater Street, **TADEPALLIGUDEM** - 534 102, West Godavari Dt., A.P. Editor : **PAMMI YEDUKONDALU**